క్లుప్తంగా

నేడు తారురోడ్డు ప్రారంభం

తలుపుల: మండలంలోని లక్కసముద్రం నుంచి బాలిరెడ్డిపల్లి వరకు రూ.1.55 కోట్లతో నూతనంగా నిర్మించిన తారురోడ్డును శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి ప్రారంభించనున్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు హాజరు కావాలని కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్, సర్పంచ్ తులశమ్మ, సుదర్శన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



మాట్లాడుతున్న పూల శ్రీనివాసులురెడ్డి

తనకల్లు: వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులురెడ్డి అన్నారు. తవళం ఆంజనేయస్వామి గుడి ఆవరణలో గురువారం పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్‌కు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలన్నారు.

కుల గణన సర్వే పక్కాగా జరగాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

పుట్టపర్తి: కులగణన సర్వే పక్కాగా జరగాలని ప్రత్యేకాధికారి శ్యామల, తహసీల్దార్ కరుణాకర్, ఎంపీడీఓ శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న కుల గణన సర్వేపై గురువారం బుక్కపట్నం ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి సర్వేను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు అధికారులు పేర్కొన్నారు.

అమడగూరు: ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో కుల గణన సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీఓ మునెప్ప పేర్కొన్నారు. గురువారం ఆయన గ్రామ సచివాలయ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. గ్రామ వలంటీర్లతో పాటుగా సర్వే నిర్వహించాలన్నారు.

29న వేలం

కదిరి అర్బన్: యర్రదొడ్డి గంగమ్మ ఆలయంలో ఏడాది పాటు టెంకాయలు, పూజాసామగ్రి, విడిపూలు, హారాలు, కూల్ డ్రింక్స్, గాజులు, తదితర వ్యాపారాలు నిర్వహించుకునేందుకు ఈ నెల 29న వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ రామాంజినేయులు గురువారం తెలిపారు. రూ.50 వేలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలన్నారు.

ఆర్యవైశ్య సంఘాల బలోపేతానికి కృషి



మాట్లాడుతున్న ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు

ధర్మవరం అర్బన్: జిల్లాలో ఆర్యవైశ్య సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జేపీకే రాము తెలిపారు. పట్టణంలోని ఆర్యవైశ్య పాత సత్రంలో గురువారం ఆయన గౌరవాధ్యక్షుడు కలవల రామ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు జేపీకే రాము, కార్యదర్శి రవీంద్రుడు, కోశాధికారి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు మహేష్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. పేద ఆర్యవైశ్యుల ఆర్థిక పురోభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలతోపాటు విద్య, వైద్యం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

రాష్ట్ర మహాసభల పోస్టర్ల విడుదల



పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

ధర్మవరం అర్బన్: గుంటూరు జిల్లా మంగళగిరిలో ఈనెల 20, 21 తేదీల్లో జరిగే ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని చేనేత కార్మిక సంఘం కార్యదర్శి వెంకటనారాయణ తెలిపారు. పట్టణంలోని కదిరిగేటు వద్దనున్న చేనేత విగ్రహం వద్ద గురువారం ఆయన మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. చేనేత కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. రవికుమార్, రమణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, బాలరంగయ్య, సురేష్ పాల్గొన్నారు.

పాలు, బ్రెడ్డు పంపిణీ

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం శ్రీసత్యసాయి భజన మండలి సభ్యులు రోగులకు పాలు, బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ప్రతివారం సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

మూడోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేస్తాం

- కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్



కొక్కంటిలో వైఎస్సార్ సీపీ నాయకులతో కదిరి నియోజకవర్గ సమన్వయకర్త మక్బూల్ అహమ్మద్

తనకల్లు: సీఎం జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలతో వచ్చే ఎన్నికల్లో ప్రజల మద్దతుతో కదిరి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసి, హ్యాట్రిక్ విజయం సాధిస్తామని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్ అన్నారు. మండల కేంద్రంతో పాటు కొక్కంటి, టీ.సదుం, బాలసముద్రం, ఈతోడు, కోటపల్లి, మల్లిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీల్లోని గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వృద్ధులను ఆయన ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేశారన్నారు. నవరత్నాల పథకాలను ప్రజలకు వివరించి పార్టీని గెలిపించి మరోమారు జగనన్నను ముఖ్యమంత్రిగా చేస్తామన్నారు. నాయకులు సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు రమణమ్మ, నాగరత్నమ్మ, ఎంపీటీసీలు హిమధర్‌రెడ్డి, శ్రీనివాసులు, కొర్ని వెంకటసుబ్బమ్మ, సర్పంచులు సరస్వతీ, శ్రీనివాసులు, నాగరాజు, కృష్ణారెడ్డి, సుజాత, శైలజ, మునేనాయక్, నాయకులు కొక్కంటి శ్రీనివాసులనాయుడు, గణేష్‌రెడ్డి, భక్తవత్సలరెడ్డి, దేశాయి సంజీవరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బీఎస్ నిజాం, ముస్తాఫా, కొండా మల్లికార్జున, చిన్నపరెడ్డి, రెడ్డిపీరా, దినకర్‌నాయుడు, నీలకంఠారెడ్డి, దొరస్వామి, మెకానిక్ మాపీరా, నరేంద్ర, గోపాల్, శ్రీనివాసులు, విజయ్ కుమార్, సూరి, గంగప్పనాయుడు, హేమశేఖర్‌రెడ్డి, రమణారెడ్డి, చాంద్‌బాషా, రఫీ, ప్రభాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, చలపతి, బయా, రమణ, శివారెడ్డి, చంద్రమోహన్, దామోదర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, ఆదినారాయణరెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

విజయవాడ తరలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



బస్సులను ప్రారంభిస్తున్న కదిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మక్బూల్ అహమ్మద్



బుక్కపట్నం మండలం నుంచి బయల్దేరిన బస్సు



బత్తలపల్లి: విజయవాడకు తరలివెళ్తున్న దళితులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కదిరి టౌన్: విజయవాడ స్వరాజ్ మైదానంలో ఈనెల 19న జరిగే సామాజిక సమతా సంకల్ప సభకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. స్వరాజ్ మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన 206 అడుగుల ఎత్తైన అంబేడ్కర్ విగ్రహాన్ని సీఎం వైఎస్ జగన్ శుక్రవారం ఆవిష్కరించనున్న విషయం తెలిసిందే. దీంతో కదిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్ ఆధ్వర్యంలో బస్సులు, ఇతర వాహనాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో విజయవాడ తరలి వెళ్లారు. మక్బూల్ అహమ్మద్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు రాజధాని అమరావతిలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి దళితులను మోసం చేశారని విమర్శించారు. అయితే ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 206 అడుగుల ఎత్తైన బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించారన్నారు.

బత్తలపల్లి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ భావజాలం కలిగిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి అన్నారు. విజయవాడలో ఈనెల 19న జరగనున్న అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు మండలం నుంచి దళితులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు గురువారం భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం వద్ద బయపరెడ్డి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు జగనన్న కృషి చేస్తున్నారన్నారు. 206 అడుగుల ఎత్తుతో అంబేడ్కర్ విగ్రహం నిర్మించడం దేశానికే గర్వకారణమని పోట్లమర్రి సర్పంచు అక్కిం దామోదర్, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నాయకుడు అక్కిం ముసలప్ప అన్నారు. ఎంపీటీసీ సభ్యుడు తప్పెట ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మాతంగి రామాంజనేయులు, సింగిల్‌విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, నాయకులు బండి నాగభూషణ, కప్పల నాగన్న, బోయపాటి సూరీ, చంద్రశేఖర్‌రెడ్డి, హరినాథ్, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడిమర్రి: విజయవాడలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తాడిమర్రి, పెద్దకోట్ల, దాడితోట, కునుకుంట్ల, ఎం.అగ్రహారం, మోదుగులకుంట, పిన్నదరి తదితర గ్రామాల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఏర్పాటు చేసిన బస్సుల్లో భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జొల్లిరెడ్డి అశ్వర్థ, సచివాలయ మండల కన్వీనర్లు అల్లే సాయినాథ్‌రెడ్డి, మల్లప్పగారి మాధవరెడ్డి, మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, యువజన మండల కన్వీనర్ సిద్దే మోహన్‌రెడ్డి, పెద్దఓబిలేసు, శివారెడ్డి, ఆదిరెడ్డి ఉన్నారు.

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం నుంచి విజయవాడకు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు బస్సుల్లో బయల్దేరి వెళ్లారు. వారికి తహసీల్దార్ కరుణాకర్, ఎంపీడీఓ శ్రీనివాసులు జాగ్రత్తలు తెలియజేశారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతల పంపిణీ



మాట్లాడుతున్న సమరసతా సేవా ఫౌండేషన్ సభ్యులు



ధర్మవరంలో కోర్టు సిబ్బందికి అక్షింతలు పంపిణీ చేస్తున్న దృశ్యం

బత్తలపల్లి: అయోధ్య నుంచి అందిన అక్షింతలను మండలంలోని 40 గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి అందజేసినట్లు సమరసతా సేవా ఫౌండేషన్ మండల అధ్యక్షుడు సాకే గోపాల్ గురువారం తెలిపారు. ఈ నెల 22వ తేదీన ఈ అక్షింతలను ఇంటిలో చల్లుకుని దీపావళి పండుగలా వేడుకలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. షరాబ్ యోగానంద ఆచారీ, ఈశ్వర్ చంద్రప్రసాద్, బిల్లే సూరీ, సాకే శేఖర్, నరసింహుడు, మణికంఠ, నారాయణస్వామి పాల్గొన్నారు.

ధర్మవరం అర్బన్: అయోధ్య నుంచి అందిన శ్రీరాముని పవిత్ర అక్షింతలను విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పులిచెర్ల వేణుగోపాల్ గురువారం కోర్టు సిబ్బంది, అధికారులు, న్యాయవాదులకు పంపిణీ చేశారు. పట్టణ అధ్యక్షుడు పోలిశెట్టి వెంగముని, న్యాయవాదులు బిల్లే రవి, రామానాయుడు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

డీలర్‌పై ఫిర్యాదు

ఎన్‌పీకుంట: మండల పరిధిలోని టీ.ఎస్.పల్లి గ్రామపంచాయతీ కేంద్రంలోని చౌకధాన్యపు డిపోలో సరుకులు సరిగా పంపిణీ చేయడం లేదని ఆ గ్రామానికి చెందిన వెంకటరామిరెడ్డి గురువారం తహసీల్దార్ నరేంద్రకుమార్‌కు ఫిర్యాదు చేశారు. చెక్కర, కందిబ్యాళ్లు ఇవ్వడం లేదని, తూకాలలో మోసం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని దుర్గానగర్‌కు చెందిన లక్ష్మీదేవి అనే మహిళ వాజ్‌మోల్ తాగి ఆత్మహత్యకు యత్నించినట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. ఆమె కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోందని, మనస్థాపానికి గురై గురువారం వాజ్‌మోల్ తాగిందని, కుటుంబ సభ్యులు గమనించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలిపారు.


అర్హులందరికీ పింఛన్లు



పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ముదిగుబ్బ: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పింఛన్లను అందజేస్తోందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గుడ్డంపల్లి తండాలో నూతనంగా మంజూరైన పింఛన్లను కన్వీనర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

కుల గణన సర్వేకు ప్రజలు సహకరించాలి



కమిషనర్ బండి శేషన్న

ధర్మవరం: సామాజిక ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన సమగ్ర కుల గణన డేటా సేకరణకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న విజ్ఞప్తి చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 19 నుంచి 28వ తేదీ వరకు వార్డు వలంటీర్లు, సచివాలయ కార్యదర్శులు ఇంటింటా సర్వే నిర్వహిస్తారన్నారు. ఎలాంటి ఆధారాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. కార్యదర్శులు, వలంటీర్లు వచ్చినప్పుడు ఎవరైనా మిస్ అయితే వారికి తిరిగి ఐదు రోజులు అవకాశం ఉంటుందన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన అనంతరం ఇంటి యజమాని వేలిముద్రతో మ్యాపింగ్ చేస్తారన్నారు.

20 మంది బైండోవర్

కదిరి అర్బన్: రాబోవు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కదిరి మండల పరిధిలో పాత నేరస్తులు 20 మందిని బైండోవర్ చేసినట్లు రూరల్ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ సూర్యనారాయణ గురువారం తెలిపారు.

సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించండి



పోలీసులనుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఎస్పీ శ్రీలత

తనకల్లు: స్థానిక పోలీస్‌స్టేషన్‌ను కదిరి డీఎస్పీ శ్రీలత గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. కేసుల పరిష్కారం, నేరాల సంఖ్యపై ఆరా తీశారు. డీఎస్పీ మాట్లాడుతూ మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలన్నారు. అక్రమ మద్యం, ఇసుక రవాణాపై నిఘా ఉంచాలన్నారు. అనంతరం బాలసముద్రం, టీ.సదుం గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఎస్‌ఐ రాజశేఖర్ ఉన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు



యశోద(ఫైల్)

అమడగూరు: తన భార్య యశోద అదృశ్యమైనట్లు మండలంలోని రామనాథపురంకు చెందిన నరసింహులు అనే వ్యక్తి గురువారం ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ బలరామయ్య తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 22న ఆమె ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు

గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించండి



జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమకు ఫ్యాన్లు అందిస్తున్న దృశ్యం

కనగానపల్లి: గ్రంథాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమ తెలిపారు.గురువారం మండల కేంద్రం కనగానపల్లిలోని గ్రంథాలయ కార్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కార్యాలయంలోని రికార్డులు, పుస్తకాలు పరిశీలించి, సిబ్బంది పనితీరుపై ఆరాతీసి సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక గ్రంథాలయ పాఠకురాలు శిరీషా నూతన గ్రంథాలయ భవనంలోకి రెండు ఫ్యాన్లను కార్యదర్శి చేతుల మీదుగా వితరణ చేశారు. కార్యక్రమంలో మండల గ్రంథాలయాధికారి గోవిందు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు 'జగనన్న ఆరోగ్య సురక్ష'

గాండ్లపెంట: సోమయాజులపల్లి సచివాలయ పరిధిలోని తూపల్లి గ్రామంలో శుక్రవారం 'జగనన్న ఆరోగ్య సురక్షా' వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు వైద్యాధికారులు బాబాఫక్రుద్దీన్, మహేశ్వరమారుతి గురువారం తెలిపారు.

బత్తలపల్లిలో...

బత్తలపల్లి: బత్తలపల్లిలో గ్రామ సచివాలయం-2 ఆవరణంలో శుక్రవారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కార్యాలయ ఏఓ శ్రీదేవి తెలిపారు.

20న మండల సమావేశం

కదిరి అర్బన్: ఎంపీడీఓ కార్యాలయంలో ఈ నెల 20న ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ అంజనప్ప గురువారం తెలిపారు. ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు హాజరుకావాలన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

తలుపుల: ఓబులరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముస్తఫా ఇంటిలో గురువారం ఎస్‌ఐ మగ్బుల్ బాషా సోదా చేయగా 96 టెట్రా ప్యాకెట్ల కర్ణాటక మద్యం పట్టుబడింది. విక్రేత ముస్తఫా పరారైనట్లు ఎస్‌ఐ తెలిపారు.

మరోమారు జగనన్నను ఆదరించండి



సీసీ రోడ్ల శిలాఫలకాన్ని నాయకులతో కలిసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

- సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి

ఎన్‌పీకుంట: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ఆదరించాలని ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలో ఏర్పాటైన సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా విడుదలైన రూ.3.25 కోట్ల సీఎస్ఆర్ నిధులతో మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను గురువారం నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో సీఎస్ఆర్ నిధులను విడుదల చేసి మండల కేంద్రంలోని ప్రతి వీధిలో సీసీ రోడ్లు ఏర్పాటు చేశామని అన్నారు. గతంలో మండల కేంద్రంలోని వీధులు బండల పరుపుతో ఉండేవని, దీంతో వృద్ధులు ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రతి వీధిలో సీసీ రోడ్లతో పాటు, వీధిలైట్లను ఏర్పాటు చేశామని అన్నారు. మండల పరిధిలోని పి కొత్తపల్లి, పెడబల్లి పంచాయతీలలో సైతం సీఎస్ఆర్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా దశాబ్దాల తరబడి రహదారి సౌకర్యం లేని సుమారు 140 గ్రామాలకు పైగా రహదారి సౌకర్యం కల్పించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. అనంతరం సీసీరోడ్లను త్వరితగతిన పూర్తీ చేసిన నిర్మాణ సహాయకులు వాసుదేవరెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. ఎంపీపీ ఈటెరాము, ఎంపీడీఓ ఆదినారాయణ, సోలార్ పవర్‌ప్లాంట్ సివిల్ డీఈఈ శివశంకర్‌నాయుడు, ఎంపీటీసీ సభ్యుడు తిమ్మారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్లు బయారెడ్డి, ఓబుళరెడ్డి, గ్రామకన్వీనర్ వెంకటేశ్వర్లు, నాయకులు వెంకటరామిరెడ్డి, పుల్లారెడ్డి, వెంకటనారాయణరెడ్డి, నారాయణస్వామి, రామసుబ్బారెడ్డి, గంగిరెడ్డి పాల్గొన్నారు.

చక్కటి ప్రణాళికతోనే గ్రామాల అభివృద్ధి



పుట్టపర్తి: మాట్లాడుతున్న ఎంపీపీ ఏవీ రమణారెడ్డి



గాండ్లపెంట: మాట్లాడుతున్న ఎంపీడీఓ రామానాయక్

పుట్టపర్తి అర్బన్: పంచాయతీల అభివృద్ధికి సరైన ప్రణాళికలు సిద్ధం చేసి సంబంధిత గ్రామసభ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, ఎంపీడీఓ నాగేశ్వరరెడ్డి సూచించారు. గురువారం పుట్టపర్తి ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు, సచివాలయ సిబ్బందితో వారు సమావేశం ఏర్పాటు చేశారు. 2024-25 సంవత్సరంలో చేపట్టబోయే పనుల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఇందుకోసం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుంచి అభ్యర్థనలు స్వీకరించి వాటికి అనుగుణంగా ప్లాన్ తయారు చేయాలన్నారు. అన్ని శాఖల పనులను పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు మంజూరవుతాయన్నారు. వచ్చే నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామాల్లో మంచినీరు, విద్యుత్, రోడ్లు, డ్రైన్లు తదితర సదుపాయాలు కల్పించవచ్చన్నారు. ప్రణాళిక వివరాలను ఈ నెల 27 లోపు అప్‌లోడ్ చేయాలన్నారు. వైస్ ఎంపీపీ రంగన్న, ఈఓఆర్డీ అశోక్‌కుమార్‌రెడ్డి, ఏఈ శశి, ఎంఈఓ ప్రసాద్, ఏపీఓ మధు పాల్గొన్నారు.

బత్తలపల్లి: గ్రామాల అభివృద్ధిలో అధికారులదే ముఖ్య పాత్ర అని ఎంపీడీఓ కార్యాలయ ఏఓ శ్రీదేవి పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమం గురువారం రెండో రోజు కొనసాగింది. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి నివేదికలను ఉన్నతాధికారులకు అందజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

గాండ్లపెంట: గ్రామ పంచాయతీల అభివృద్ధికి సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, సచివాలయ ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాలని ఎంపీడీఓ రామానాయక్ సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ పంచాయితీల అభివృద్ధికి ప్రణాళిక తయారీపై శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈఓఆర్డీ సునిత, ఎంపీపీ జగన్మోహన్ పాల్గొన్నారు.

అమడగూరు: ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలకు అభివృద్ధి ప్రణాళికపై అధికారులు అవగాహన కల్పించారు. ఎంపీడీఓ మునెప్ప, తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు: ఎంపీడీఓ శకుంతల ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో స్థానిక ప్రజా ప్రతినిధులకు, సచివాల సిబ్బందికి అవగాహన కల్పించారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ పంచ రత్నమ్మ, ఎంపీటీసీ లక్ష్మీదేవి, సుమియా పాల్గొన్నారు.

నల్లమాడ: ఎంపీడీఓ సమావేశ భవనంలో సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ కొండన్న మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో చేపట్టాల్సిన పనులపై ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఈఓఆర్డీ అమరనాథ్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున, వైస్ ఎంపీపీ కే. సూర్యనారాయణ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

క్రీడాకారుల్లో ప్రతిభ వెలికి తీయడమే ధ్యేయం



తనకల్లు: విజేత జట్టుకు కప్పు అందజేస్తున్న ఎంపీడీఓ పూల నరసింహులు



తలుపుల: విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి

తాడిమర్రి: క్రీడల్లో ఆడగలిగే శక్తిసామర్థ్యాలు ఉండి కూడా అవకాశాలు లేక మరుగున పడిన క్రీడాకారులను వెలికి తీయడమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఎంపీడీఓ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన 'ఆడుదాం-ఆంధ్రా' మండల స్థాయి క్రీడా పోటీల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడల్లో ఉత్తమ ఆటతీరు కనబరిచే యువతీ, యువకులను రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయికి ఎంపిక చేసి, గొప్ప క్రీడాకారులను తయారు చేయాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం జరిగిన కబడ్డీ పోటీల్లో పురుషుల విభాగంలో నార్సింపల్లి జట్టు విజేతగా నిలిచింది. బ్యాట్మింటన్ విభాగంలో తాడిమర్రి, వాలీబాల్‌లో తాడిమర్రి జట్టు విజేతగా నిలిచింది. క్రికెట్టులో తాడిమర్రి జట్టు అత్యధిక పరుగులు సాధించి విజేతగా నిలిచింది. ఎంఈఓ 2 వెంకటేష్, వ్యాయామ ఉపాధ్యాయులు వేణుగోపాల్, ప్రతాప్ పాల్గొన్నారు.

తలుపుల: మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. క్రికెట్ పోటీల్లో తలుపుల-3 టీమ్ విజయం సాధించింది. కోఆర్డినేటర్ లష్కరేనాయక్, ఎంపీడీఓ కిరణ్ మోహన్‌రావు, పీడీలు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

తనకల్లు: మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో కొర్తికోట గ్రామ సచివాలయం జట్టు విజేతగా నిలిచింది. విజేత జట్టుకు ఎంపీడీఓ పూల నరసింహులు కప్పు అందజేశారు.